TGTEL/26/A0372

మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 06 శుక్రవారం, జనవరి 30, 2026 , పేజీలు - 6 వెల: 4/- manamahatinews.com

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం

# కేసీఆర్‌కు సిట్ నోటీసులు

**హైదరాబాద్ :** ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. నందినగర్‌లో ఉన్న ఆయన నివాసానికి వెళ్లి అందజేశారు. మధ్యాహ్నం మూడు గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. 65 ఏళ్ల వయసు దృష్ట్యా పీఎస్‌కు రావాల్సిన అవసరం లేదని తెలి పారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే కేటీఆర్, హరీశ్‌రావు, సంతోశ్ రావులను ప్రత్యేక దర్యాప్తు బృందం ఇప్పటికే విచారిం చిన విషయం విదితమే. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు వేగవంతం : రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు సృష్టించిన ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో సిట్ దర్యాప్తును వేగవతం చేసింది. ఇప్పటికే ఈ కేసులో నలుగురు పోలీసు అధికారులను అరెస్ట్ చేయగా, ప్రభాకర్ రావును సైతం పలుమార్లు ప్రత్యేక దర్యాప్తు బృందం విచారించింది. ఈ కేసులో చిన్న చిన్న గ్యాప్స్?ను కూడా ఫిల్ చేస్తూ సీపీ సజ్జనార్ నేతృత్వంలో ఏర్పాటైన సిట్ ముందుకు వెళ్తోంది. ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు విచారణ కస్టోడి యల్ విచారణ ఆధారంగా కీలక సమాచారాన్ని సేకరించింది. ఇప్పటికే ట్యాపింగ్ బాధితులుగా ఉన్న మొత్తం 618 మందిని దాదాపు అందరి స్టేట్మెంట్‌ను రికార్డ్ చేసిన సిట్ అధికారులు, ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ తర్వాత మరికొంతమందిని పిలిచి విచారిస్తున్నారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఇచ్చిన ఫిర్యాదు ఆధా రంగా 2024 మార్చి 10న పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదైంది. అప్పటి నుంచి ఈ కేసు అనేక కీలక మలుపులు తిరుగుతూ, అక్రమ నిఘాకు సంబంధించిన తీవ్ర మైన ఆరోపణలను వెలుగులోకి తెచ్చింది. వీసీ సజ్జనార్ నాయక



త్వంలో మరో సిట్ ఏర్పాటు చేసిన తర్వాత దర్యాప్తు మరింత వేగవంతమైంది. దీని తర్వాత, సిట్ ఇటీవల ఎమ్మెల్సీ నవీన్ రావు, మాజీ మంత్రి హరీశ్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్‌లను విచారించింది. వారి వాంగ్మూలాలను నమోదు చేయడంతో పాటు, విచారణ ప్రక్రియ మొత్తాన్ని వీడియో తీశారు. అనేక వాంగ్మూలాల్లో కేసీఆర్ పేరు వెలుగులోకి రావడంతో, ఇప్పుడు ఆయనకు నోటీసులు జారీ చేయాలని సిట్ నిర్ణయించినట్లు వర్గాలు తెలిపాయి. రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్ పాత్ర గురించి ప్రస్తావించినట్లు ఆరోపణలు వచ్చాయి. భుజంగ రావు కూడా ప్రభాకర్ రావు నియామకం గురించి ప్రస్తావిస్తూ కేసీఆర్ పేరు చెప్పినట్లు సమాచారం. ఈ కేసులో పాలుపంచుకున్న సీనియర్ అధికారులు సంబంధిత కాలంలో మాజీ ముఖ్యమంత్రి అధికారిక నివాసమైన ప్రగతి భవన్‌ను తరచుగా సందర్శించారని భుజంగ రావు తన వాంగ్మూలంలో పేర్కొన్నారు. ఈ వాంగ్మూలాలు మరియు వాటికి మద్దతుగా లభించిన ఆధారాల ఆధారంగా సిట్ తన దర్యాప్తును ముందుకు తీసుకెళుతుందని భావిస్తున్నారు. కేసీఆర్‌కు నోటీసులు జారీ చేయడంతో దర్యాప్తు కీలక దశలోకి ప్రవేశించింది మరియు రాబోయే రోజుల్లో ఇది మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. ఇటీవలే కేటీఆర్‌ను లోతుగా విచారించిన సిట్ : ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేటీఆర్?ను ఇటీవల ప్రత్యేక దర్యాప్తు బృందం లోతుగా విచారించింది. ఆయనను పలు అంశాలపై అధికారులు ప్రశ్నించినట్టు తెలిసింది. పార్టీకి ఎలక్ట్రోరల్ బాండ్లు, విరాళాలు సమకూర్చిన వారిలో పలువురు వ్యాపారుల మొబైల్స్? నిఘాలో ఉన్నట్లుగా సిట్?కు ఆధారాలు లభించాయి. ఈ నేపథ్యంలోనే అధికారులు పలు ప్రశ్నలు అడిగినట్లుగా తెలిసింది. ఆయా ఫోన్? నెంబర్లతో ఉన్న జాబితాను కేటీఆర్? ముందు ఉంచి విచారించినట్లు సమాచారం. అలాగే ఫోన్? ట్యాపింగ్? ద్వారా తమను బెదిరించి బీఆర్?ఎస్?కు ఎలక్ట్రోరల్? బాండ్లు సమకూర్చేవిధంగా చేశారంటూ కొంతమంది వ్యాపారులు ఇచ్చిన ఫిర్యాదులపై ప్రశ్నించగా, అలాంటిదేమీ లేదని కేటీఆర్ సమాధానం ఇచ్చారు. వ్యాపారులు తమకు స్వచ్ఛందంగానే విరాళాలను ఇచ్చారని చెప్పినట్లు సమాచారం.

## పార్టీ మార్పు ప్రచారం రాహుల్‌తో

# శశిథరూర్ భేటీ

**న్యూఢిల్లీ, జనవరి 29:** కేంద్రంలోని బీజేపీ అగ్రనేతలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారంటూ కేంద్ర మాజీ మంత్రి, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్‌పై కాంగ్రెస్ సీనియర్ నేతలు ఇప్పటికే విమర్శలు గుప్పిస్తున్నారు. అంతేకాదు.. ఆయనపై ప్రధాని మోదీ స్వయంగా ప్రశంసలు సైతం కురిపించారు. రేపు మాపో ఆయన బీజేపీ కండువా కప్పుకోనున్నారనే ప్రచారమూ జోరందుకుంది. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. గురువారం పార్లమెంట్ ప్రాంగణంలో ఏఐసీసీ అధ్యక్షుడు, ఎంపీ మల్లికార్జున ఖర్గేతో పాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో శశిథరూర్ సమావే శమయ్యారు. దాదాపు అరగంట పాటు వారితో ఈ భేటీ కొనసాగింది. గతేడాది పహల్గాం ఉగ్రదాడి అనంతరం కేంద్రం.. పాకిస్థాన్‌లోని ఉగ్ర సంస్థల లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది. దీంతో మోదీ ప్రభుత్వంపై శశిథరూర్ ప్రశంసల జల్లు కురిపించారు. అలాగే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ నిర్వహించాల్సి వచ్చిందంటూ ప్రపంచంలోని వివిధ దేశాలకు తెలియజేయాలని కేంద్రం నిర్ణయించింది. అందుకు ఎంపీలతో కూడిన పలు ప్రతినిధి బృందాలను ఆయా దేశాలకు పంపాలని భావించింది. ఆ బృందంలో సభ్యులుగా మీ పార్టీ ఎంపీలను ఎంపిక చేసి జాబితా ఇవ్వాలంటూ కాంగ్రెస్‌కు సూచించింది. పలువురు ఎంపీలతో కూడిన జాబితాను కేంద్రానికి కాంగ్రెస్ పార్టీ అందించింది. ఆ జాబితాలో శశిథరూర్ పేరును కాంగ్రెస్ పార్టీ చేర్చలేదు. కానీ ఒక ప్రతినిధి బృందంలో శశిథరూర్ పేరును కేంద్రం చేర్చింది. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయనను ఎలా ఎంపిక చేస్తారంటూ కేంద్రం వైఖరిని ఆ పార్టీ నిలదీసింది. ఆ క్రమంలో కాంగ్రెస్ పార్టీలో శశిథరూర్ పాత్ర దాదాపుగా బలహీనంగా మారింది. బీజేపీలోకి శశిథ రూర్ వెళ్లిపోతున్నారంటూ ఒక ప్రచారం సైతం ఊపందుకొంది. అలాంటి వేళ పార్టీ అగ్రనేతలు రాహుల్, మల్లికార్జున ఖర్గేతో శశిథరూర్ సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే ఈ భేటీలో పార్టీ మార్పుపై జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో వారిద్దరికి ఎంపీ శశిథరూర్ వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది.



# ప్రపంచానికి భారత్ ఆశాకిరణం

## ఈయూతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం శుభసూచికం

**న్యూ ఢిల్లీ :** భారత్– యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం ఆకాంక్షల భారత్‌కు, ఆశావహ యువతకు, ఆత్మనిర్భర్ భారత్‌కు స్వేచ్ఛా వాణిజ్యమని వ్యాఖ్యానించారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభానికి ముందు గురువారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఒప్పందం భారత్‌ను మరింత ఆత్మవిశ్వాసం గల, పోటీ సామర్థ్యం ఉన్న, ఉత్పాదక దేశంగా మార్చే కీలక అడుగు అని తెలిపారు. శుభసూచికమని కూడా అన్నారు. భారత తయారీ రంగానికి ఆ ఒప్పందం గొప్ప అవకాశమని ప్రధాని మోదీ అన్నారు. ముఖ్యంగా దేశీయ తయారీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సామర్థ్యాలను పెంచుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ ద్వారా భారత పరిశ్రమలకు ప్రపంచ మార్కెట్లలో మరింత స్థానం దక్కుతుందని, ఇది భారత్‌కు కొత్త శక్తినిస్తుందని చెప్పారు. ప్రపంచానికి భారత్ ఆశాకిరణం భారత ప్రజాస్వామ్యం, జనాభా శక్తి (డెమోక్రసీ డెమోగ్రఫీ) ప్రస్తుతం ప్రపంచానికి ఆశాకిరణంగా మారాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పార్లమెంట్‌ను ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించిన ఆయన, ఇక్కడి నుంచి ప్రపంచానికి భారత్ సామర్థ్యం, ప్రజాస్వామ్యంపై నిబద్ధత స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న సమయంలో అడ్డంకులు సృష్టించడం కాదని, పరిష్కారాలపై దృష్టి పెట్టాల్సిన సమయమిదని ప్రధాని




సూచించారు. "ఇది అడ్డంకుల సమయం కాదు, పరిష్కారాల సమయం. చివరి వ్యక్తికి లబ్ధి చేర్చే దిశగా మనం ముందుకెళ్లాలి" అంటూ ఎంపీలకు పిలుపునిచ్చారు. అడ్డంకులు కాదు– పరిష్కారాలే ప్రధానంప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు సహజమని, అయినప్పటికీ దేశ హితమే అందరి లక్ష్యంగా ఉండాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

ప్రభుత్వ పథకాలు ఫైళ్లకే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లోకి వెళ్లాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. ఈ దిశగా రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్ వేగంగా దూసుకె ళ్తోందని పేర్కొన్నారు. బడ్జెట్‌పై దేశం మొత్తం దృష్టి సారించిందని ప్రధాని అన్నారు.

## కేసీఆర్‌కి సిట్ నోటీసులు

## మహేశ్ గౌడ్ రియాక్షన్




**హైదరాబాద్:** మాజీ సీఎం కేసీఆర్‌కి సిట్ నోటీసులపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. కేసీఆర్‌కి నోటీసులు ఇవ్వడంలో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. ఆనాడు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమేయం లేకుండా ఫోన్ ట్యాపింగ్ జరగదని తేల్చిచెప్పారు. ప్రభుత్వ పెద్దల ఆదేశాలు లేకుండా అధికారులు ఇలాంటి చర్యలకు పాల్పడరని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఎవరు భాగస్వామ్యులో తేలాల్సి ఉందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో పారదర్శక విచారణ జరగాలని కోరారు. 500కు పైగా ఫోన్ నంబర్లను ట్యాపింగ్ చేశారనే సమాచారం ఉందని చెప్పుకొచ్చారు. జరిగిన వాస్తవాలు తెలుసుకోవడానికి సిట్ ఎవరికైనా నోటీసులు ఇవ్వొచ్చని స్పష్టం చేశారు.

## బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సంచనల వ్యాఖ్యలు

# మా బాస్ కేసీఆర్ అంటూ

**మల్కాజిగిరి :** బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వెళ్లి బీజేపీలో చేరారు. గత ఎన్నికల్లో ఈటల మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి బీజేపీ తరఫున పోటీ చేసి విజయం సాధించారు. ప్రస్తుతం బీజేపీలో ఉన్న ఈటల తాజాగా మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మా బాస్ కేసీఆర్ అంటూ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. తాజాగా ఈటల రాజేందర్ మల్కాజిగిరి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు కులం, మతం లేదని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తనకు పదవి ఇవ్వలేదని.. జనాలే తనను అక్కున చేర్చుకున్నారని.. వారి వల్లే తనకు ఈ పదవి వచ్చిందని తెలిపారు. తనతో ఉంటే లాభం తప్ప నష్టం ఉండదన్నారు. నియోజకవర్గంలో చేపట్టే పనులన్నింటికీ.. కేంద్రం నుంచి నిధులను మంజూరు చేయించే ప్రయత్నం చేస్తాను అన్నారు. ఈ క్రమంలో మాట్లాడుతూ.. రాజశేఖర్ రెడ్డి బాస్ అదే మా బాస్ కేసీఆర్ అంటూ ఈటల ప్రస్తావించగానే.. సభలో ఒక్కసారిగా జై కేసీఆర్.. జై బీఆర్ఎస్ అంటూ నినాదాలు చేశారు. ఈటల వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారి తీశాయి. ఇదిలా ఉంటే మల్కాజిగిరి ప్రాంతవాసులను ఎన్నో ఏళ్లుగా ఇబ్బంది పెడుతున్న ట్రాఫిక్ సమస్యలను తీర్చడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నేరేడ్‌మెట్ ప్రాంతంలో ఆర్‌యూబీ, ఎల్‌హెచ్ఎస్‌ల నిర్మాణానికి ఈటల రాజేందర్ శంకుస్థాపన చేశారు. రూ. 80 కోట్ల వ్యయంతో వీటిని నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల కోసం దక్షిణ మధ్య రైల్వే నిధులు సమకూరుస్తుంది. రెండు సంవత్సరాల్లో ఈ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ఈటల రాజేందర్ ప్రకటించారు. ఇవి అందుబాటులోకి వస్తే.. రోడ్డు క్రాసింగ్‌ల వద్ద గంటల కొద్దీ వేచి చూడాల్సిన అవసరం లేదు, ప్రమాదాలు జరిగే అవకాశాలు తగ్గుతాయంటున్నారు. ఈ పనులు ప్రారంభించడంతో మల్కాజిగిరి వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## నాంపల్లి అగ్ని ప్రమాదంపై

# హైడ్రా సీరియస్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఇటీవల బచ్చాస్ ఫర్నిచర్ షాపులో జరిగిన భారీ అగ్నిప్రమాదం తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో ఐదుగురు ఇద్దరు చిన్నారులతో సహా సజీవ దహనమయ్యారు. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్.. మరోసారి ఇలాంటి దుర్ఘటనలు జరుగకుండా చర్యలకు ఉపక్రమించారు. నాంపల్లిలో విస్తృత తనిఖీలు. అగ్నిప్రమాదం నేపథ్యంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాలతో హైడ్రా సిబ్బంది, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక, విద్యుత్ శాఖల అధికారులు రంగంలోకి దిగారు. నాంపల్లి ప్రాంతంలోని పలు ఫర్నిచర్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. అగ్నిమాపక నిబంధనలను బేఖాతరు చేస్తూ, ఎగ్జిట్ మార్గాలను అడ్డుకుంటూ స్టాక్ ఉంచినట్లు గుర్తించారు. కఠిన చర్యలు. భద్రతా ప్రమాణాలు పాటించని కొన్ని షాపులను అధికారులు తక్షణమే సీజ్ చేశారు. సెల్లార్లను పార్కింగ్ కోసం కాకుండా గోదాములుగా వాడుతున్న వారిపై కేసులు నమోదు చేశారు. ప్రజల కోసం హెల్ప్‌లైన్ నంబర్. అగ్నిప్రమాదాల నివారణలో ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు హైడ్రా ఒక ప్రత్యేక వాట్సాప్/కంట్రోల్ రూమ్ నంబర్ 9000113667ను అందుబాటులోకి తెచ్చింది. ఏం చేయాలి..? మీ పరిసరాల్లోని వాణిజ్య సముదాయాలు లేదా షాపుల్లో అగ్నిప్రమాదాలకు కారణమయ్యేలా నిబంధనల ఉల్లంఘనలు ఉంటే (ఉదా: మెట్ల దారిలో సామాన్లు పెట్టడం, అగ్నిమాపక పరికరాలు లేకపోవడం), వాటి ఫొటోలు వీడియోలను ఈ నంబర్‌కు(9000113667) పంపించాలని కమిషనర్ రంగనాథ్ సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. హైడ్రా హెచ్చరికలు, మార్గదర్శకాలు..కమిషనర్ రంగనాథ్ వ్యాపార యజమానులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సెల్లార్లను కేవలం పార్కింగ్ కోసం మాత్రమే వాడాలని దిశానిర్దేశం చేశారు. అక్కడ నిప్పు అంటుకునే వస్తువులు లేదా నివాసాలు ఉండకూడదని ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర ద్వారాలు, కారిడార్లు ఎప్పుడూ ఖాళీగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు.





# మూడు సరిత రమేష్ నాయక్ దంపతులకు 25 వ సిల్వర్ జూబ్లీ ఘనంగా జరుపుకున్న దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన బంజారా వెల్ఫేర్ బృందం







**హనుమకొండ జిల్లా జనవరి 29 మహతి న్యూస్ ప్రతినిధి:-**

హనుమకొండ జిల్లా గోపాలపురం విలేజ్ లో ఈరోజు సిల్వర్ జూబ్లీ 25 వసంతం పూర్తి చేసుకున్న మూడు సరిత రమేష్ దంపతులకు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు మరియు బంజారా బంధుమిత్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్,జాటోత్ కిషన్ నాయక్,మాజీ జెడ్పిటిసి వీరమ్మ గోపి సింగ్, బానోత్ అర్పిత నాయక్, వాంకుడోత్ వీరన్న నాయక్, సీని యర్ జర్నలిస్ట్ లావుడియా పల్లవి రాజు నాయక్, జవహర్ లాల్, పోరిక రమేష్ నాయక్, జర్నలిస్ట్ భూక్య శ్రవణ్ కుమార్,సోను, లైతిల్ సాగర్, లిఖిత, రాహుల్, మొదలైన వారు సిల్వర్ జూబ్లీ జరుపుకుంటున్న మూడు సరిత రమేష్ నాయక్ దంపతులను సిల్వర్ జూబ్లీ జరుపుకుంటున్న దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి శాల్వా బొకేతో సన్మానించడం జరిగింది...

# కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 46 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థిగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల సతీమణి విమలా దేవి నామినేషన్



**మన మహతి న్యూస్ ప్రతినిధి (బి.వి.ఎస్.ఎన్. మూర్తి)పాల్వంచ:**
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 46 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి కొత్వాల విమలా దేవి నామినేషన్ దాఖలు చేశారు.గురువారం పాత పాల్వంచ నుండి కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి పాల్వంచ లోని పాత మున్సిపల్ కార్యాలయం లో విమలా దేవి నామినేషన్ పత్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,వివిధ అనుబంధసంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 46 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థిగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల సతీమణి విమలా దేవి నామినేషన్ మన మహతి న్యూస్ ప్రతినిధి (బి.వి.ఎస్.ఎన్. మూర్తి)పాల్వంచ:కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 46 వ డివిన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి కొత్వాల విమలా దేవి నామినేషన్ దాఖలు చేశారు.గురువారం పాత పాల్వంచ నుండి కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి పాల్వంచ లోని పాత మున్సిపల్ కార్యాలయం లో విమలా దేవి నామినేషన్ పత్రాలు సమర్పించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,వివిధ అనుబంధసంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఇటుకల గడ్డ తండా అంగన్వాడీ కేంద్రంలో చదివే చిన్నారుల మరణం ఇప్పటికీ చర్యలు శూన్యం లంబాడీల ఐక్య వేదికను ఆశ్రయించిన బాధిత కుటుంబాలు

**మరిపెడ** :జనవరి 31 న లంబాడీల ఐక్య వేదిక అధ్వర్యంలో ఇటుకల గడ్డ తండా కు రానున్న నిజ నిర్ధారణ కమిటీ బాధిత కుటుంబాలకు అండగా ఉంటాము నిజ నిర్ధారణ కమిటీ తో ఇటుకల గడ్డ తండా ను సందర్శిస్తాము – దేవేందర్ నాయక్ గూగులోత్ లంబాడీల ఐక్య వేదిక మండల అధ్యక్షులురాష్ట్రం లో సంచలనం సృష్టించిన చిన్నారుల మరణం పై లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర కార్యాలయానికి వచ్చిన వినతులకు స్పందించి లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఇటుకల తండా, గిరిపురం గ్రామము, మరిపెడ మండలం, డోర్నకల్ నియోజక వర్గం కు రానున్న జాతి నిజ నిర్ధారణ కమిటీ.చిన్నారుల మరణం పై రాష్ట్ర కమిటీ నిజ నిర్ధారణ కమిటీ వేయడాన్ని స్వాగతిస్తూ ఈ నెల 31 వ తారీకున అనగా శనివారం రోజున వస్తున్న రాష్ట్ర కమిటీ కి మరిపెడ మండలం కేంద్రం లో ఉన్న లంబాడీల ఐక్య వేదిక నియోజక కార్యాలయం నుండి అందరూ కలిసి తండా కు నిజ



నిజాలు తెలుసుకునే క్రమం లో మండలం లో ఉన్న లంబాడీల ఐక్య వేదిక నాయకులు, జాతి నాయకులు, కుల సంఘాల నాయకులు ,ప్రజా సంఘాల నాయకులు అందరూ రావాలని మరిపెడ మండల లంబాడీల ఐక్య వేదిక అధ్యక్షులు పిలుపు ఇచ్చారు.నిత్య శ్రీ భూక్య మరియు చైత్ర భూక్య ల కుటుంబాలను కలిసి జరిగిన విషయాలు తెలుసుకునే ప్రయత్నం లో భాగముగా రాష్ట్ర కమిటీ ఇటుకల గడ్డ తండా కు వస్తున్నారు అని దేవేందర్ నాయక్ తెలియ చేశారు.నవంబర్ 29 న చిన్నారి చైత్ర భూక్య చనిపోవడం జరిగింది అలాగే డిసెంబర్ 18 న చిన్నారి నిత్య శ్రీ చనిపోవడం జరిగింది అనే విషయాలను తెలియ చేస్తూ దరిదాపు 60 రోజులు కావస్తున్న కూడా వారి మరణానికి కారణాలు తెలియ రాలేదు అన్న విషయాన్ని దేవేందర్ నాయక్ గుర్తు చేశారు.ఈ కార్య క్రమం లో బాణోత్ సాయి నాయక్, బానోతు సంతోష్ నాయక్, గుగులోత్ నవీన్ నాయక్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

# పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న అనిల్ కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి మన మహతి న్యూస్ జనవరి 29:** మసీద్‌బండ గవర్నమెంట్ పాఠశాలలో నిర్వహించిన ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లి తండ్రుల తరువాత గురువు స్థానం అత్యంత గొప్పదని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. ఐఏఎస్, లాయర్, రాజకీయ నాయకులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా ఎదగడానికి తొలి మెట్టు గురువే అని పేర్కొన్నారు.దూస ఉమాదేవి మేడం వంటి ఆదర్శ ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ చేసి పాఠశాలను విడిచిపెట్టడం విద్యార్థులకు తీరని లోటని తెలిపారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులందరూ తమ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాములు గౌడ్, డివిజన్ సెక్రటరీ ఎండి. అజామ్, ఐవైసీ డివిజన్ ప్రెసిడెంట్ కోడిచర్ల మహేందర్ ఇమ్రాన్, రిషి రాయ్, లావణ్ కుమార్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘట్‌కేసర్ సర్కిల్‌లో జిహెచ్ఎంసీ అదనపు కమిషనర్ విస్తృత తనిఖీలు

**- చెత్త రహిత సర్కిల్ లక్ష్యంగా చర్యలు డోర్ టు డోర్ సేకరణపై ప్రత్యేక దృష్టి**





**మన మహతి న్యూస్ మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్, జనవరి 29:**
నగరంలో పారిశుద్ధ్య ప్రమాణాలను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా జిహెచ్ఎంసీ అదనపు కమిషనర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి, ఐఏఎస్ గురువారం ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక డంపింగ్ యార్డ్ సేకరణ కేంద్రాలను సందర్శించి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న చెత్త సేకరణ తీరును పరిశీలించారు.సర్కిల్ పరిధిలో ఎక్కడా కూడా చెత్త కుప్పలు కనిపించకూడదని, తక్షణమే వాటిని తొలగించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఘట్‌కేసర్ సర్కిల్‌ను పూర్తిస్థాయి చెత్త రహిత (జీవీపీ రహిత) సర్కిల్‌గా మార్చాలని స్పష్టం చేశారు.ప్రతి ఇంటి నుండి స్వచ్ఛ ఆటోల ద్వారా చెత్త సేకరణ నూటికి నూరు శాతం జరగాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని అధికారులకు సూచించారు. ద్వితీయ సేకరణ పాయింట్ల వద్ద పనితీరును మరింత మెరుగుపర్చాలని అధికారులతో చర్చించారు.అదనపు కమిషనర్ ఘట్‌కేసర్‌లోని యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) కేంద్రాన్ని కూడా సందర్శించారు. అక్కడ ఉన్న వనరు లను వృథా చేయకుండా పునర్వినియోగంలోకి తీసుకురావాలని, జంతు నియంత్రణ కేంద్రం సామర్థ్యాన్ని పెంచేలా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.నగర స్వచ్ఛతలో పారిశుద్ధ్య సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్న ఆయన, క్షేత్రస్థాయి సిబ్బంది నుండి ఉన్నతాధికారుల వరకు అందరూ సమన్వయంతో పనిచేసి 'స్వచ్ఛత' కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ తనిఖీల కార్యక్రమంలో జిహెచ్ఎంసీ స్థానిక అధికారులు, పారిశుద్ధ్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ సిఎం కేసీఆర్ కు సిట్ నోటీసు లు జారిచేయడాన్ని నిరసిస్తూ. బిఆర్ఎస్ నాయకులు నిరసన.ర్యాలీ.



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**మక్తల్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం.రామ్మోహన్ రెడ్డి ఆద్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు,నల్లబ్యార్జీలు నల్ల జెండాలతో తన నివాసం నుండి నారాయణపేట క్రాస్ రోడ్డు వరకు ర్యాలిగా వెళ్లి,సిఎం.రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేసిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో.రాష్ట మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ గౌడ్,టౌన్ ప్రెసిడెంట్ చిన్న హనుమంతు,మాజీ కౌన్సిలర్ మొగులప్ప, గోవర్ధన్ రెడ్డి,ఆంజనేయులు గౌడ్,విష్ణువర్ధన్ రెడ్డి,జుట్ల శంకర్,ఈశ్వర్ యాదవ్,అశోక్ గౌడ్,బాలప్ప,సూతరి రవి,అస్గర్ అలీ,సురేష్,రవితేజ,నరేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# అధికార పార్టీకి ఓటు వేద్దాం అభివృద్ధికి బాటలేద్దాం

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.

**మన మహతి న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా**
మక్తల్ నియోజకవర్గం..రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విదంగా, రానున్న మున్సిపల్,ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ నాయకులు పనిచేయాలి మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేణు గౌడ్ అధ్యక్షతనమక్తల్, అమరచింత,ఆత్మకూరు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేద్దాంయువజన కాంగ్రెస్ మక్తల్ అధ్యక్షులు వేణు గౌడ్ అన్ని మండల ఆద్యక్షుల ఆధ్వర్యంలో
కాంగ్రెస్ పార్టీ భవన్ లో మక్తల్ యువజన కాంగ్రెస్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది
జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ పాత్ర,మంత్రివర్యులు వాకిటి శ్రీహరి చేసిన చేస్తున్న నిరంతర అభివృద్ధి గురించి ప్రజల్లో ప్రచారం చేయాలని కోరారుకాంగ్రెస్ పార్టీ పై ప్రతిపక్షాలు చేస్తున్న అవగహనరాహిత ఆరోపణలను




తిప్పికొట్టాలని కోరారుప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడం మరియు ఓట్ చోరీ, జాతీయ ఉపాధి హామీ చట్టం పథకంలో మహాత్మా గాంధీ పేరును మార్చే విధంగా బిజెపి మోడీ సర్కార్ చేస్తున్న కుట్రను ప్రజలకు తెలియజేయాల్సిందిగా కోరుతూ.దేశవ్యాప్తంగా గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న మద్దతు'విత్ ఐవైసి యాప్ మరియు పలు అంశాలపై దిశా నిర్దేశం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు మక్తల్ ,మాగనూర్, కృష్ణ, ఉట్కూరు, నర్వ మండలాల ఆద్యక్షులు గ్రామ ఆద్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బహుజన సమజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ ఆధ్వర్యంలో అభ్యర్థుల నామినేషన్ల పర్వం

**- బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షుడు కెవి నరసింహ**

**మన మహతి న్యూస్ నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.**
గురువారం ఉదయం 11 గంటల ప్రాంతంలో మక్తల్ బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో ఆరు వార్డులకు గాను నామినేషన్లు వేయించడం జరిగింది




వార్డు నెంబర్ 1 లావణ్య
వార్డు నెంబర్ 2 జుట్ల భాగ్య
వార్డు నెంబర్ 3 జుట్ల నరేంద్ర
వార్డు నెంబర్ 9 శ్రీ నందిని
వార్డు నెంబర్ 10 పద్మ
వాటి నెంబర్ 12 సురేందర్

నామినేషన్లు వేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మొత్తం అసెంబ్లీ కమిటీ బహుజన సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా కమిటీ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ పాల్గొనడం జరిగింది అని మక్తల్ అసెంబ్లీ అధ్యక్షుడు కెవి నరసింహ ఒక ప్రకటనలు తెలియజేయడం జరిగింది

# విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలి

**- మండల విద్యాధికారి నిజాముద్దీన్.**



**మన మహాత్రి న్యూస్ నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం** కృష్ణ మండలం.పదవ తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి 100% ఉత్తీర్ణత సాధించాలని మండల విద్యాధికారి నిజాముద్దీన్ అన్నారు గురువారం గుడెబల్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులు 45 రోజులను సద్వినియోగం చేసుకొని ప్రణాళిక బద్ధంగా చదివి ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక ప్రణాళిక చేసుకొని వారు ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. పదవ తరగతిలో 69 మంది విద్యార్థులు మంచి మార్కులు పొందాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు కృషి చేయాలని వారు కోరారు. పదవ తరగతి విద్యార్థి జీవితంలో తొలిమెట్టు లాంటిదని విద్యార్థులు ఇక్కడి నుంచి తమ జీవిత లక్ష్యం వైపు అడుగులు వేస్తారని అందుకు పదవ తరగతిలో మంచి మార్కులు సాధించేలా చూడాలన్నారు. వచ్చే వారంలో పదవ తరగతి ఇంటర్నల్ మార్క్స్ ఇన్స్పెక్షన్ టీంలు పాఠశాల సందర్శిస్తాయని విద్యార్థులు ప్రాజెక్టు పనులు, ఫెయిర్ నోట్స్ ఎఫ్ఏ మార్కుల బుక్కులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్, ఉపాధ్యాయులు తిరుమల రావు, పి. శ్రీనివాసులు,రాజన్న నర్మద, రవి, భాగ్యమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

# బొందల వారి పంచల వేడుక ఆహ్వానము

**మన మహతి న్యూస్:జనవరి.30 తిరువూరు ప్రతినిధి:భ్రమరాంబ**
సుందరయ్య కాలనీ టిడిపి యువ నాయకుడు బొందల దిలీప్ కుమార్ నాగలక్ష్మి దంపతుల ముద్దుల తనయులు శ్రావణ్ కుమార్,చరణ్ కుమార్ ల పంచల వేడుక సందర్భంగా అమరావతి వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ (ఐక్య ప్రెస్ క్లబ్)అధ్యక్షులు వాసం మెహర్ బాబా,భ్రమరాంబ దంపతులకు మరియు సమైక్య ప్రెస్ క్లబ్ ఇన్చార్జ్ మర్సకట్ల దిలీప్ కుమార్ సెక్రెటరీ,షేక్ అహ్మద్ కు ఆహ్వాన పత్రం అందజేసి ప్రెస్ క్లబ్ సభ్యులను మరియు హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ వారిని ప్రత్యేకంగా ఆహ్వానించిన టిడిపి యువ నాయకుడు బొందల దిలీప్ కుమార్.







# మూక్ ప్రజాగళం 2-వ వార్షికోత్సవ 2026. నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన

**- తిరువూరు సబ్ ఇన్స్పెక్టర్ వై.శాతకర్ణి - మున్సిపల్ కమిషనర్ కే.మనోజ!**






**మన మహతి న్యూస్:జనవరి.30 తిరువూరు ప్రతినిధి:భ్రమరాంబ** మూక్ ప్రజాగళం న్యూస్ ఛానల్ 2-వ వార్షికోత్సవ 2026. క్యాలెండర్ ఆవిష్కరనకు వారి కార్యాలయాల్లో అధికారులు ను కలిసిన మూక్ ప్రజా గళం యూట్యూబ్ ఛానల్ చైర్మన్ మెహర్ బాబా వాసం,ఛానల్ యాంకర్ అండ్ ఎడిటర్ జై భీమ్ సేవాదళం(భారత్(మహిళా అధ్యక్షురాలు కే.భ్రమరాంబ ఈ సందర్భంగా 2026 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించిన అధికారులు. తిరువూరు సబ్ ఇన్స్పెక్టర్ సెక్టార్ 1.వై.శాతకర్ణి మరియు నగర పంచాయతీ కమిషనర్ కే.మానుజ ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపిన మెహర్ బాబా,భ్రమరాంబ

# సంగారెడ్డి మున్సిపాలిటీ లో పోటీ చేయబోతున్న కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి








**సంగారెడ్డి, జనవరి 29,మన మహతి న్యూస్ :**
సంగారెడ్డి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థులను ప్రకటించింది. జిల్లా అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తో పాజి అనంత కిషన్, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు జార్జ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్, పార్టీ సీనియర్ నాయకుడు బొంగుల రవి, కూన సంతోష్, కిరణ్ గౌడ్ తదితరుల సమక్షంలో అభ్యర్థులను ప్రకటించారు.సంగారెడ్డి మున్సిపాలిటీలో 38 వార్డులు ఉండగా, 4, 22 ,33 వార్డులు మినహా మిగిలిన 36 వార్డుల్లో పోటీ చేయనున్న అభ్యర్థుల పేర్లను వెల్లడించారు.

1వార్డు - కుమ్మరి కృష్ణ
2వ వార్డు - ఆవుల సునీత
3వ వార్డు- నందనాయకుల కుమార్
4వ వార్డు - పెండింగ్
5వ వార్డు - బీబీ పూర్నూర్ జహాన్
6వ వార్డు - ఎండీ ఖాజా నవాజుద్దీన్
7వ వార్డు - వంశీ కృష్ణ
8వ వార్డు - భూమేష్
9వ వార్డు - శ్రీలత శ్రీశైలం
10వ వార్డు - శైలేందర్ రెడ్డి
11వ వార్డు - గడ్డం తులసి రామ్
12వ వార్డు - ప్రవీణ్ (సీఎస్ఐ)
13వ వార్డు - బేగరి వీణా కుమారి
14వ వార్డు - భవాని శంకర్ (భువి)
15వ వార్డు - దన్నారం సుష్మిత
16వ వార్డు - శాంతి
17వ వార్డు - జ్యోతి
18వ వార్డు - యశస్విని
19వ వార్డు - గుర్రం ఝాన్సీ
20వ వార్డు - అనీస్ సుల్తానా( మోతే శ్యామ్)
21వ వార్డు - తోపాజీ వీణా హరీష్
22వ వార్డు - పెండింగ్
23వ వార్డు - కూన వనిత
24వ వార్డు - ఉల్ఫత్ సుల్తానా
25వ వార్డు - అయేషా సుల్తానా
26వ వార్డు - షేక్ షఫీ హఫీజ్
27వ వార్డు - ఎం. శిరీష శశికాంత్
28వ వార్డు - జీ. సంగీత మహేష్
29వ వార్డు - నీరుడి మీన
30వ వార్డు - జి. మనీష
31వ వార్డు - జగ్గరి సతీష్ రెడ్డి
32వ వార్డు - జగ్గరి రమ్యశ్రీ
33వ వార్డు - పెండింగ్
34వ వార్డు - రిజ్వాన బేగం (అడ్డు)
35వ వార్డు - కడమంచి నర్సమ్మ
36వ వార్డు - సాతెల్లి మాధురి
37వ వార్డు - జార్జ్ మాధ్యూ
38వ వార్డు - నదీమ్

# హెచ్ఏఎల్( HAL) వింగ్స్ ఇండియా 2026 ఎగ్జిబిషన్ లో పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.





హెచ్ఏఎల్ ప్రదర్శిస్తున్న విమానాలను పరిశీలించారు.




**సంగారెడ్డి, జనవరి 29,.మన మహతి న్యూస్ :**
ప్రభుత్వ యాజమాన్యంలోని ప్రముఖ ఏరోస్పేస్ సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (నాాా), హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయంలో జనవరి 28 నుండి 31 వరకు ల'వింగ్స్ ఇండియా 2026'ల పేరుతో పౌర విమానయాన ఎగ్జిబిషన్ ను నిర్వహిస్తోంది. ఈ ప్రదర్శన కు గురువారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి హాజరయ్యారు.
నాాా ప్రదర్శిస్తున్న
ఎ-228 కమ్యూటర్ ఎయిర్‌క్రాఫ్ట్
ధ్రువ్ న్యూ జనరేషన్ (ఎ+) హెలికాప్టర్
సూపర్ జెట్ (ాజీ) 100 రీజనల్ ఎయిర్‌క్రాఫ్ట్ ల గురించిన వివరాలను నిర్మలా జగ్గారెడ్డి కి హెచ్ఏఎల్ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ "పౌర విమానయాన రంగంలో నాాా తన ముద్రను క్రమంగా విస్తరిస్తోందన్నారు.ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేయడం, సివిల్ యుటిలిటీ ఆపరేషన్లు మరియు భవిష్యత్ విమానయాన కార్యక్రమాలపై ఇది సివిల్ ఏవియేషన్‌లో స్వయం సమృద్ధి (ఆత్మనిర్భరత) సాధించే దిశగా భారతదేశం సాగిస్తున్న ప్రయాణాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం కేంద్ర పరిశోధన సంస్థలకు తమ పూర్తి సహకారాన్ని అందిస్తుందన్నారు

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేసీఆర్ గారికి నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించిన సంగారెడ్డి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్.

**- బావమరిది బొగ్గు స్కామ్‌ను కప్పిపుచ్చుకునేందుకే..**
**రేవంత్ రెడ్డి ఈ నోటీసుల డ్రామాకు తెరలేపారు.**
**ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగ రేవంత్ రెడ్డి.**
**కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి.. మీ చిల్లర నోటీసులకు, బెదిరింపులకు భయపడే రకం కాదు.**






**సంగారెడ్డి, జనవరి 27,మన మహతి న్యూస్:**
తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేళ్ల పాటు ప్రగతి పథంలో నడిపించిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారికి ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు ఇవ్వడాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి చేసిన భారీ బొగ్గు కుంభకోణాన్ని బయటపెట్టినందుకే మాజీ మంత్రి హరీష్ రావు గారికి నోటీసులు ఇచ్చారని, అదే కుంభకోణంపై గట్టిగా నిలదీసినందుకే కేటీఆర్ గారికి కూడా నోటీసులు పంపారని చింతా ప్రభాకర్ గుర్తు చేశారు. ఇప్పుడు ఆ స్కాముల నుండి, తన చేతగానితనం నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకే కేసీఆర్ గారికి నోటీసులు ఇచ్చారని మండిపడ్డారు.ఎప్పుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించినా, రేవంత్ రెడ్డి అవినీతిని ఎత్తి చూపినా.. కేసులు, నోటీసుల పేరుతో డైవర్షన్ పాలిటిక్స్ చేయడం ఈ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్లకు, కరప్షన్ కు అడ్డాగా మారిందని చింతా ప్రభాకర్ అన్నారు. కమీషన్ల కోసమే ముఖ్యమంత్రి, మంత్రులు కుమ్ములాటలకు దిగుతున్నారని, రోజుకొక స్కామ్ చేస్తూ రేవంత్ రెడ్డి అసలు సిసలైన కాంగ్రెస్ మార్క్ పాలనను కొనసాగిస్తున్నారని ఎద్దేవా చేశారు.గతంలో ఓటుకు నోటు కేసులో రెడ్ హ్యాండెడ్ గా దొరికిన రేవంత్ రెడ్డి కేసీఆర్ గారికి నోటీసులు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ గారు కేసులకు భయపడే వ్యక్తి కాదని, ఆయన తెలంగాణ కోసం చావు నోట్లో తలపెట్టి వచ్చిన ఉద్యమకారుడని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా, కేసీఆర్ అనే శక్తిని ఏమీ చేయలేరని స్పష్టం చేశారు.ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, కేవలం ప్రతిపక్షాన్ని ఇబ్బంది పెట్టడమే పనిగా పెట్టుకున్నారని చింతా ప్రభాకర్ మండిపడ్డారు.కేసీఆర్ గారికి నోటీసులు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని, సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ శ్రేణులు, తెలంగాణ ప్రజలు కేసీఆర్ గారికి అండగా ఉంటారని తెలిపారు. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను మానుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# అలియాన్స్ ఆఫ్ టీచర్స్ అండ్ ఎంప్లాయిస్ క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**మన మహతి న్యూస్ పాల్వంచ**
అలియాన్స్ ఆఫ్ టీచర్స్ అండ్ ఎంప్లాయిస్ క్లబ్ రాష్ట్ర కమిటీ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీల క్యాలెండర్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు మారుతి రత్నాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమయ్య, సంఘ సీనియర్ సభ్యులు రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మారుతి రత్నాకర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు మరియు ఉద్యోగుల ద్వారా దేశంలోనే తొలిసారిగా ఈ ఐక్య సంఘాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సంఘం ద్వారా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు, ఒప్పంద, బాహ్య సేవల ఉద్యోగులు మరియు పెన్షనర్ల గౌరవాన్ని మరింత పెంచేలా సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ప్రజాపయోగ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లే విధంగా సంఘం పనిచేస్తుందని తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఉపయోగకరమైన సేవా సంబంధిత కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ సంఘంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఒప్పంద ఉద్యోగులు, బాహ్య సేవల కార్మికులు మరియు ప్రైవేటు రంగ ఉద్యోగులు కూడా సభ్యులుగా చేరవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బాదావత్ మోతిలాల్, సంఘ సీనియర్ నాయకులు రాజు, రాష్ట్ర గౌరవ సలహాదారు బి. రాములు, జిల్లా అధ్యక్షులు బాలు, జిల్లా ఉపాధ్యక్షులు పొగాకు మధుసూదన్, జిల్లా సంయుక్త కార్యదర్శి బి. మోహన్, ఐక్య తల్లిదండ్రుల సంఘం జిల్లా అధ్యక్షులు లోగాని శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు వేణు మహేష్ గౌడ్, సంఘ జిల్లా సంయుక్త కార్యదర్శి అంజమ్మ, లక్ష్మీదేవిపల్లి మండల సంఘ కార్యవర్గ సభ్యులు సందీప్, వీరభద్రుతో పాటు సంఘ సీనియర్ సభ్యులు ఉష, యోజనవల్లి మరియు ఇతర సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# నూతన డీఎస్పీ కు శుభాకాంక్షలు తెలిపిన డీఆర్‌యూసీసీ సభ్యులు వై. శ్రీనివాసరెడ్డి.



**మన మహతి న్యూస్ కొత్తగూడెం** కొత్తగూడెం డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆదినారాయణ ను కలిసి నాలుగు సింహాల భారత జాతీయ అశోక చక్రాన్ని బహుకరించి హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపిన కొత్తగూడెం మున్సిపల్ మాజీ కౌన్సిలర్, సౌత్ సెంట్రల్ రైల్వే డీఆర్‌యూసీసీ సభ్యులు వై. శ్రీనివాసరెడ్డి.

# ఆకతాయిల ఆగడాలకు చెక్.. సైలెన్సర్లు మార్పు చేసిన వాహనాల సీజ్

**- సైలెన్సర్లు మార్పు చేసి, ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తే సహించేది లేదు.**

**- ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్.. సంగారెడ్డి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి.**








**సంగారెడ్డి ,జనవరి 29,మన మహతి న్యూస్**
: బైక్ సైలెన్సర్లు మాడిఫై చేసి, పెద్ద శబ్దాలతో కూడిన చప్పుడ్లు చేస్తూ సామాన్య ప్రజానికానికి, వృద్ధులకు, గర్భిణి స్త్రీలకు ఇబ్బందులు కలుగజేస్తూ, భయబ్రాంతులకు గురిచేస్తున్నారని జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ అన్నారు. సైలెన్సర్లు మాడిఫై చేస్తూ ఇతరులను ఇబ్బందులకు గురిచేసే ఆకతాయిలకు చెక్ పెట్టాలన్న జిల్లా ఎస్పీ ఆదేశానుసారం సంగారెడ్డి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఈ రోజు సంగారెడ్డి పట్టణంలో పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, బైక్ సైలెన్సర్ లను మార్పు చేసిన పెద్ద శబ్దలతో కూడిన మాడిఫైడ్ సైలెన్సర్స్ వినియోగిస్తూ శబ్దకాలుష్యం కలుగజేస్తున్న వాహణదారులను పట్టుకోని మోటర్ వెహికిల్ చట్ట ప్రకారం జరిమానా విధించడం జరిగుతుంది అన్నారు. అదేవిధంగా డ్రంగ్ అండ్ డ్రైవ్, సరైన పత్రాలు లేని, లైసెన్స్ లేని వాహనదారులకు జరిమాన విధించడం జరిందని అన్నారు. వాహదారులు ఎవరైనా వాహనాలకు మాడిఫైడ్ సైలెన్సర్స్ వినియోగిస్తూ పట్టణ ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా శబ్ద కాలుష్యం చేస్తే సహించేదిలేదని, అట్టి వాహనాన్ని సీజ్ చేసి చట్టరిత్య కఠిన చర్య తీసుకోవడం జరుగుతుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి గారు హెచ్చరించారు.

# నూతన ఎంపీడీవో ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ వజ్జా రామకృష్ణ



**మన మహతి న్యూస్ పాల్వంచ** పాల్వంచ మండల నూతన మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) గా బాధ్యతలు స్వీకరించిన నారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కిన్నెరసాని గ్రామ సర్పంచ్ వజ్జా రామకృష్ణ, వార్డు సభ్యుడు కట్ట సోమయ్య, వజ్జా శ్యామ్‌లు తదితరులు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల అమలు విషయంలో తమ పూర్తి సహకారం అందిస్తామని వారు తెలిపారు. ఎంపీడీఓ గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆకాంక్షించారు.

# ఘనంగా స్వర్గీయ పసుపులేటి చలమయ్య స్వర్గీయ లక్ష్మీదేవి ప్రధమ వర్ధంతి వేడుకలు

**ఉమ్మడి కడప జిల్లామన మహతి న్యూస్ ప్రతినిధి:-**
మైదుకూరు నియోజకవర్గం మైదుకూరు స్వర్గీయ పసుపులేటి చలమయ్య స్వర్గీయ పసుపులేటి లక్ష్మీదేవి ప్రధమ వర్ధంతి సందర్భంగా గురువారం నాడు చలమయ్య స్వగ్రామం నందు చలమయ్య తనయుల్లు పసుపులేటి మల్లేష్ పసుపులేటి వినోద్ వారి తల్లి తండ్రి కి నివాళులు అర్పించి చిత్ర పటానికి పూల మాలలు వేసి టెంకాయలు కొట్టి వారి ఆశీర్వాదాం తీసుకున్నారు చలమయ్య తనయుల్లు మాట్లాడుతూ మా తండ్రి గారు గొప్ప మానవత్వం తో ప్రజల్లో ఒక మంచి గుర్తింపు తెచ్చుకున్నారు మా మును ముందుకు ప్రజాసేవ లోకి అడుగులు వేస్తాం మేము కూడ వారి అడుగుజాడల్లో నడుస్తాం అని చలమయ్య తనయుల్లు పసుపులేటి మల్లేష్ పసుపులేటి వినోద్ పేర్కొన్నారు...





# తిరువూరు మండలంలో పలు గ్రామాల్లో పశు వర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు



**మన మహతి న్యూస్:జనవరి. 30 తిరువూరు ప్రతినిధి:భ్రమరాంబ**
తిరువూరు మండలంలోని పలుగ్రామాలలో గురువారం పశు ఆరోగ్య శిబిరాలను పశుసంవర్ధక శాఖ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాజుగూడెం, వావిలాల గ్రామాలలో పశుసంవర్ధక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ హనుమంతరావు శిబిరాన్ని సందర్శించారు. పాడి రైతులకు పాలు ఉత్పత్తి పెంచడానికి మరియు ప్రభుత్వ సంక్షేమలు పశుసంవర్ధక శాఖ తరపున ఆవుల షెడ్డులు,గేదెల షెడ్లు ,మరియు దాణా పంపిణీ అదేవిధంగా నట్టల నివారణ నివారణ మరియు గొర్ల మేకలు నట్ట నివారణ గురించి రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా 1962 అత్యవసరికి సంబంధించింది ఎర్రమడుగు విలేజ్లో ఆ వాహనాన్ని సందర్శించి డాక్టర్ల కు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి. అభిలాష్. మరియు సిబ్బంది సందీప్, శ్రీనివాస రావు. గోపాలకృష్ణ,సాగర్,వెంకటేశ్వర రావు తదితరులు హాజరయ్యారు. గానుగపాడు గ్రామంలో డాక్టర్ శ్వేత ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు.

# 34 వార్డు నుండి ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్ దాఖలు

**సంగారెడ్డి, జనవరి 29,మన మహతి న్యూస్:**
సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. గురువారం ఇండిపెండెంట్ అభ్యర్థి సమ్రీన్ బేగం భర్త మొహమ్మద్ అన్వర్ భారీ ఎత్తున తరలి వెళ్లి, 34 వార్డుకు సంబంధించిన తొలి విడత నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటు మాకు వేసి గెలిపించగలరు అని వార్డు అభివృద్ధి కి తోడ్పడుతానని వారు తెలిపారు.





# గద్దె పైకి చేరుకున్న సమ్మక్క తల్లి

**ములుగు, జనవరి 29:** మేడారం మహాజాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తుతున్నారు. వనదేవతలకు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. నిన్న (బుధవారం) సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవింద రాజు గద్దెలపైకి చేరుకున్నారు. గద్దెలపైకి వనదేవతల ఆగమనంతో మేడారం జాతరలో తొలిఘట్టం పూర్తయింది. కుంకుమ భరిణ రూపంలో సారలమ్మ గద్దెలపైకి చేరుకున్నారు. గురువారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో సమ్మక్క తల్లి గద్దెపైకి చేరుకున్నారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ గాల్లోకి కాల్పులు జరిపి అధికారికంగా సమ్మక్కకు స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్.. జిల్లా కలెక్టర్ దివాకర్ అధికారిక స్వాగతం పలికారు. మూడంచెల భద్రత నడుమ సమ్మక్క తల్లి గద్దెపైకి చేరుకున్నారు.





# అమ్మాయిలను బ్లాక్ మెయిల్ చేసే వాళ్లకు పోలీసులు అంటే భయం ఉండేలా చర్యలు ఉండాలి




**- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.**

**సంగారెడ్డి, జనవరి 29,.మన మహతి న్యూస్ :** మహిళల భయాలను ఆసరాగా చేసుకుని కొందరు ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను బ్లాక్ మెయిల్ చేస్తున్న ఘటనలు రాష్ట్రంలో పెరుగుతున్నాయని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి నేరాలను అరికట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు అభినందనీయమని ఆయన అన్నారు.ఇంటి దగ్గరే ఎఫ్ఐఆర్ నమోదు చేసే నిర్ణయంపై సీఐడీ అధికారి చారు సిన్హా చేసిన ప్రకటన మహిళలకు, ఆడపిల్లల తల్లిదండ్రులకు ఒక ఆయుధం లాంటిదని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన, డీజీపీ శివధర్ రెడ్డి, సీపీ సజ్జనర్ నేతృత్వంలో తీసుకున్న ఈ నిర్ణయాల ను స్వాగతిస్తున్నామని తెలిపారు.ఆడపిల్లలతో ఫోటోలు తీసుకుని, వ్యక్తిగత వ్యవహారాలను ఆసరాగా చేసుకుని బ్లాక్ మెయిల్ చేసే క్రిమినల్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత మహిళల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచాల్సిన బాధ్యత పోలీసులదేనని స్పష్టం చేశారు. ఫిర్యాదు వివరాలు బహిర్గతమైతే ప్రైవసీ దెబ్బతిని, బాధితుల జీవితం ప్రమాదంలో పడే అవకాశం ఉందని హెచ్చరించారు.సెక్స్‌కు సంబంధించిన లేదా వ్యక్తిగత వ్యవహారాలపై ప్రింట్, ఎలక్ట్రానిక్, యూట్యూబ్, సోషల్ మీడియా వేదికల్లో కథనాలు ప్రసారం చేయవద్దని మీడియాకు విజ్ఞప్తి చేశారు. క్రైమ్ రిపోర్టర్లకు సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలే తప్ప, బాధితుల వివరాలను బయటపెట్టవద్దని సూచించారు.నాయకులు, అధికారులు, వ్యక్తిగత సంబంధాలకు సంబంధించిన వార్తలు ప్రచురించడం



మంచి పద్ధతి కాదని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. ప్రైవసీపై ఎవరూ వేలు పెట్టే హక్కు లేదన్నారు. బ్లాక్ మెయిల్ చేసే వారిపై చట్టాలు, న్యాయస్థానాలు ఉన్నాయని గుర్తుచేశారు. ఎన్కౌంటర్ల విషయమై రాజ్యాంగపరంగా సమర్థించలేనప్పటికీ, కొన్ని సందర్భాల్లో నేరగాళ్లలో భయం ఉండాల్సిన అవసరం ఉందని తన వ్యక్తిగత అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఫోన్లు కమ్యూనికేషన్ కోసం వచ్చినప్పటికీ, కొందరు వాటిని నేరాలకు ఉపయోగిస్తున్నారని విమర్శించారు.బ్లాక్ మెయిల్ చేసే వ్యక్తుల విషయంలో పోలీసులు సీక్రెట్ ఆపరేషన్లు నిర్వహించాలని, కానీ వాటిని బహిర్గతం చేయవద్దని సూచించారు. మోసపోయిన అమ్మాయికి భరోసా కలిగేలా పోలీసు చర్యలు ఉండాలని, నేరం చేయాలనే ఆలోచన వచ్చినప్పుడే భయం కలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.సీఐడీ అధికారి చారు సిన్హా తీసుకున్న నిర్ణయం మంచి నిర్ణయమని పేర్కొంటూ, క్రిమినల్స్ ట్రాప్ చేసి అమ్మాయిల కుటుంబాలను బ్లాక్ మెయిల్ చేస్తే సీపీ సజ్జనర్ తీసుకునే చర్యలు సరైనవేనని---ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని జగ్గారెడ్డి స్పష్టం చేశారు

# ఖైరతాబాద్ ప్రజలే నా బలం పదవుల కోసం వెళ్లలేదు



**హైదరాబాద్, జనవరి 29:** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్ విషయంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈనెల 30న విచారణ జరపాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు.. పిటిషనర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో దానం మాట్లాడుతూ.. పదవుల కోసం తాను ఎక్కడికీ వెళ్లలేదని, విస్మరించారు కాబట్టే వదలాల్సి వచ్చిందని వివరించారు.'నేను ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజలు నాకు సహకరిస్తారు. ప్రజలపై ఆధారపడే నా నిర్ణయాలు ఉంటాయి. ప్రజల ఆశీర్వాదంతోనే ఆరుసార్లు గెలిచాను. ఖైరతాబాద్ ప్రజలే నాకు బలం. సేవ చేయాలనే ఉద్దేశం తప్ప పదవుల కోసం నేనెప్పుడూ ఆలోచించలేదు. ఎంతవరకు అయితే అంతవరకు ఫైట్ చేస్తాను' అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.స్పీకర్ నోటీసులు తనకు అందలేదని.. పిటిషనర్‌కు నోటీసులు అంది ఉండవచ్చన్నారు దానం. ఉన్న విషయాలను జస్టిఫై చేసుకోవడానికి లీగల్ అంశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. స్పీకర్ ఏం అడుగుతారో దానికి సమాధానం చెబుతానని, ఆ ప్రశ్నల ఆధారంగా తన సమాధానాలు ఉంటాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# విమానయానానికి భవిష్యత్ భేష్

**హైదరాబాద్ :** భారత్‌లో విమానయానానికి మంచి భవిష్యత్ ఉందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. వింగ్స్ ఇండియా 2026 ఏవియేషన్ సమ్మిట్‌ను ప్రారంభించిన తర్వాత ఆయన మాట్లాడుతూ.. విమాన విడిభాగాలు, ఉత్పత్తుల ఎగుమతుల్లోనూ మన కంపెనీలు సత్తా




చాటాలని కోరారు. ఇందుకు అనువైన సానుకూల పరిస్థితులు కల్పించేందుకు ప్రభుత్వ పరం గా అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిపారు. ఈ విషయంలో ప్రధాన అంతర్జాతీయ కేంద్రంగా ఎదిగే సత్తా మన దేశానికి ఉందన్నారు.వేగంగా అభివృద్ధి: ప్రస్తుతం మన వైమానిక రంగంలో ఉన్నంత వృద్ధి రేటు మరే దేశంలోనూ లేదని రామ్మోహన్ నాయుడు చెప్పారు. పెరుగుతున్న ప్రయాణికుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని దేశీయ విమానయాన కంపెనీలు ఇప్పటికే 1,500కు పైగా విమానాలకు బోయింగ్, ఎయిర్‌బస్, ఎంబ్రాయర్ కంపెనీలకు ఆర్డర్ పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. దీంతో దేశీయంగా వైమానిక ఉత్పత్తుల తయారీకి మరింత ప్రోత్సాహం లభించనుందన్నారు. బోయింగ్, ఎయిర్‌బస్ కంపెనీలు ఇప్పటికే మన దేశం నుంచి ఏటా 200 కోట్ల డాలర్ల (సుమారు రూ.18,300 కోట్లు) విలువైన విమాన విడిభాగాలను దిగుమతి చేసుకుంటున్నట్టు మంత్రి తెలిపారు.

# ఆ జిల్లా కలెక్టర్ షాకింగ్ నిర్ణయం పాఠశాల హెడ్మాస్టార్ సస్పెండ్

**ఆర్మూర్ :** మున్సిపల్ ఎన్నికల విధులకు హాజరుకాకుండా నిర్లక్ష్యం ప్రదర్శించిన ఆర్మూర్ జెడ్పీ మహిళా హైస్కూల్ ప్రధానోపాధ్యా యురాలు వనజా రెడ్డిపై వేటు పడింది. ముందస్తు సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైనందుకు గాను ఆమెను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా వనజా రెడ్డికి ఆర్మూర్‌లోని 4, 5, 6 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా బాధ్యతలు అప్పగించారు.ఎన్నికల వంటి అత్యంత కీలకమైన సమయంలో అధికారుల అనుమతి తీసుకోకుండా ఆమె విధులకు రాలేదు. ఈ విషయాన్ని జిల్లా ఎన్నికల అధికారి, ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఇలా త్రిపాఠి తీవ్రంగా పరిగణించారు. ఎన్నికల విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ.. వనజా రెడ్డిని సస్పెండ్ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఆమెపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు.మరోవైపు.. బాన్సువాడలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఇన్‌ఛార్జ్ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఎన్నికల సంఘం నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసేందుకు హెల్ప్ డెస్క్‌లను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ



నెల 30వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నామినేషన్లు సమర్పించవచ్చు. పోటీ చేసే అభ్యర్థి సదరు మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడైనా ఓటరుగా ఉంటే సరిపోతుంది. అభ్యర్థిని ప్రతిపాదించే వారు మాత్రం కచ్చితంగా అదే వార్డు లేదా డివిజన్‌కు చెందిన ఓటరై ఉండాలి.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కమిషనర్లను ఆదేశించారు. బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, మున్సిపల్ కమిషనర్లు ఈ పర్యవేక్షణలో పాల్గొన్నారు. ఎన్నికల విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వనజా రెడ్డిపై తీసుకున్న తరహాలోనే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు.

# ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులో భారీ ఎదురుకాల్పులు



**ఛత్తీస్‌గఢ్-తెలంగాణ :** సరిహద్దు ప్రాంతంలో గురువారం ఉదయం ఒక్కసారిగా తుపాకుల మోత మోగింది. బీజాపూర్ జిల్లాలోని పామెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న దట్టమైన అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య తీవ్రస్థాయిలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనతో సరిహద్దు గ్రామాల ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు, భద్రతా బలగాలు అక్కడ గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. ఈ పోరులో పలువురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. అయితే, మృతుల సంఖ్యపై అధికారికంగా ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.కాల్పులు జరిగిన ప్రదేశం నుండి భద్రతా బలగాలు భారీగా ఆయుధాలను, మావోయిస్టుల సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి. ప్రస్తుతం ఆ ప్రాంతమంతా పోలీసుల ఆధీనంలో ఉంది. గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని, ఉన్నతాధికారులు పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తారని సమాచారం. ఈ ఘటనతో సరిహద్దు ప్రాంతాల్లో హై అలర్ట్ ప్రకటించారు.

# మేడారంలో మరో కీలక ఘట్టం పలువురు ప్రముఖులు రాక

**ములుగు, జనవరి 29:** ఆసియాలోనే అతి పెద్ద జాతరైన మేడా రంలో వరుసగా కీలక ఘట్టాలు చోటు చేసుకుంటున్నాయి. సారలమ్మ బుధవారం గద్దెపైకి చేరుకోగా.. నేడు సమ్మక్క గద్దెనెక్క నున్నారు. ఇందుకోసం చిలకలగుట్ట నుంచి సమ్మక్క గద్దెపైకి రానున్నారు. ఈ నేపథ్యంలో భక్తజనం పులకించనుంది. సమ్మక్క రాకతో ఈ జాతర పరిపూర్ణం కానుంది. గురువారం అర్ధరాత్రి నుంచి వనదేవతలకు భక్తులు మొక్కులు చెల్లించుకోనున్నారు. మరోవైపు ఇప్పటికే ఈ జాతర సందర్భంగా మేడారం భక్తులతో కిక్కిరిసిపోయింది. పలువురు ప్రముఖులు..జాతర సందర్భంగా రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.. గురువారం మేడా రం విచ్చేయనున్నారు. మధ్యాహ్నం 2:00 గంటలకు ఆయన హెలికాప్టర్ ద్వారా అక్కడికి చేరుకోనున్నారు. ఈ జాతర ఏర్పా ట్లు, భక్తుల కోసం సౌకర్యాలను ఆయన పరిశీలిస్తారు. అనం తరం వనదేవతలను డిప్యూటీ సీఎం భట్టి దర్శించుకుని.. మొక్కు లు చెల్లిస్తారు. అలాగే కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్



రెడ్డి సైతం నేడు మేడారంలో వనదేవతలను దర్శించుకోనున్నా రు.ఈ నేపథ్యంలో మేడారంలో భారీగా పోలీసులు మోహరించారు. ఇక రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.. జాతర ఏర్పాట్లను స్వయంగా బైక్ నడుపుతూ పరిశీలించారు. జనవరి 28న ప్రారంభమైన ఈ జాతర.. 31న ముగియనుంది. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరుపుకునే ఈ జాతరకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది మేడారం తరలిరానున్నారు.వనదేవత సమ్మక్క.. గురువారం గద్దెపైకి రానున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ఏర్పాట్లపై జిల్లాకు చెందిన మంత్రి సీతక్క ఇప్పటికే ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

# పాతబస్తీలో విషాదం ఫ్లాట్‌లో అక్కాతమ్ముళ్ల అనుమానాస్పద మృతి

**హైదరాబాద్:** పాతబస్తీలోని సుల్తాన్‌పురా ప్రాంతంలో ఉన్న ఒక ఫ్లాట్‌లో అక్కాతమ్ముళ్ల మృతదేహాలు లభ్యమవడం సంచలనం సృష్టించింది. కొన్ని రోజులుగా ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి చర్యలు చేపట్టారు.ఘటన వివరాలిలా.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతులను మహమ్మద్ షకీల్, అతని సోదరి సర్వార్ బేగంగా పోలీసులు గుర్తించారు. వీరు గత 40 ఏళ్లుగా ఇదే ఫ్లాట్‌లో నివసిస్తున్నారు. సర్వార్ బేగం వికలాంగురాలు కావడంతో, ఆమె బాగోగులన్నీ సోదరుడు షకీలే చూసుకునేవాడు. వీరిద్దరూ పెళ్లి చేసుకోకుండా ఒకరికొకరు తోడుగా ఉంటున్నట్లు సమాచారంపోలీసుల దర్యాప్తు.ఘటనా స్థలానికి చేరుకున్న మీర్ చౌక్ పోలీసులు క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరించారు. మృతదేహాలు కుళ్లిన స్థితిలో ఉండటంతో.. వారు మృతి చెంది మూడు రోజులకు పైగానే అయి ఉండొచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం మృతదేహాలను ఉస్మానియా మార్చురీకి తరలించారు.అనుమానాలు.షకీల్ అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించి ఉండొచ్చని, వికలాంగురాలైన సర్వార్ బేగానికి ఆహారం అందించే వారు లేక ఆమె కూడా మృతి చెంది ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే ఇతర కోణాల్లోనూ పోలీసులు విచారణ చేస్తున్నారు. ఒకరిపై ఒకరు ఆధారపడి జీవిస్తున్న ఈ తోబుట్టువుల మరణం.. ఆ ప్రాంతంలో విషాద ఛాయలు నింపింది. ఈ ఘటనపై మీర్ చౌక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. పోస్టుమార్టం నివేదిక వస్తేనే మరణానికి గల అసలు కారణాలు తెలియనున్నాయి.

# కాంగ్రెస్ సర్కార్ సాధించిందేమీలేదు ఫోన్ ట్యాపింగ్‌పై బీజేపీ ఎంపీ

**న్యూఢిల్లీ, జనవరి 29:** తెలంగాణ రాష్ట్రంలో స్కామ్‌లు వేగంగా పరిగెడుతున్నాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చారని.. కానీ అమలు కావడం లేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడిచినా, వైఫల్యాలను మెరుగుపరచడా నికి కాలయాపన చేస్తున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణలో కుంభకోణాలు, అవినీతి, మంత్రుల మధ్య గొడవలు రోజువారీ వార్తలుగా మారాయని లక్ష్మణ్ తెలిపారు. రాష్ట్రం స్కామ్‌లకు పరిశోధన కేంద్రంగా మారిందని ఆయన అన్నారు.కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడంపై స్పందిస్తూ.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని రోజువారీ టీవీ సీరియల్‌గా మార్చారని, రోజుకో పేరును ప్రస్తావిస్తూ సిట్ పేరిట కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ సాధించలేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులను శిక్షించిన పాపాన పోలేదని ఎంపీ విమర్శించారు. తెలంగాణలో బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందనే అనే భయంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి గేమ్ ఆడుతున్నాయని ఎంపీ ఆరోపించారు. మున్సిపాలిటీలలో కనీస సదుపాయాలు



కల్పించడం లేదన్నారు. 106 మున్సిపాలిటీల అభివృద్ధికి ఎన్ని కోట్లు ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం స్మార్ట్ సిటీ, పట్టణాల అభివృద్ధి కోసం పని చేస్తోందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికుల జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉందని విమర్శించారు. బీజేపీకి ఓటు వేస్తేనే ప్రోగ్రెస్ జరుగుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఒక వర్గాన్ని సంతోషపరచడం కోసమే పని చేస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ.. ఓ ఫెయిల్యూర్ నాయకుడు అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com